క్లుప్తంగా

నేత్రదానం

కాశిబుగ్గ: వరంగల్‌లోని ఓ సిటీకి చెందిన తోట అండాలు (78) సోమవారం మృతి చెందారు. సమాజ హితం కోరి ఆమె నేత్రాలను ఎల్‌వీ.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు దానం చేసినట్లు ఆమె భర్త తోట రామయ్య, కుమారులు చంద్రయ్య, నర్సింహరావు తెలిపారు. ఆండాలు కళ్లను ఆస్పత్రికి చెందిన టెక్నీషియన్ ఎం. రాజేంద్రప్రసాద్ సేకరించారు.

అంజన్న ఆలయంలో సహస్ర విష్ణు పారాయణం



కాజీపేట : కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలోని దక్షిణముఖ అభయాంజనేయ స్వామి ఆలయంలో మహిళలు సోమవారం విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ స్వామి ప్రత్యేక పూజలు జరిపించారు. ధనుర్మాసం ముగిసే వరకు ఆలయంలో సహస్రనామ పారాయణం కొనసాగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షుడిగా శ్రీనివాస్



హసన్‌పర్తి : ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన పెద్దమ్మ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని సోమవారం అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు బండి సారంగపాణి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్, రాష్ట్ర నాయకులు పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నర్సింహారాములు, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రెస్ క్లబ్‌లో న్యూ ఇయర్ వేడుకలు



నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలకు ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం, ప్రెస్ క్లబ్ సభ్యులకు స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బొల్ల అమర్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్‌రావు, కొండల్ రావు, బీఆర్.లెనిన్, గడ్డం కేశవమూర్తి, మెండు రవీందర్, కక్కెర్ల అనిల్, గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి

వరంగల్ : సామాజిక సేవలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ముందంజలో ఉండాలని ఐవీఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు గట్టు మహేష్‌బాబు సూచించారు. ములుగు రోడ్డు సమీపంలోని ఆయన స్వగృహంలో ఐవీఎఫ్ కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తోనుపునూరి వీరన్న, జిల్లా అధ్యక్షుడు పుల్లూరి మధు, కోశాధికారి రాజేంద్రప్రసాద్, వల్లాల శైలజ, నాగేందర్, ధనుంజయ, అనిత, జగదీశ్వరి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

గోవిందాద్రి కొండపై పడిపూజ

వరంగల్ చౌరస్తా : వరంగల్‌లోని గోవిందాద్రి కొండపై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజ, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వరయోగుల శ్రీనివాసస్వామి, ఆలయ అర్చకులు వరయోగుల కృష్ణమూర్తి స్వామి, వరయోగుల వేణుమాధవ్, క్రాంతికుమార్, జగన్నాథం, కిరణ్, జగన్నాథం, వేణు, హరీష్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకుడు గోపాల నవీన్ రాజు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మరిపెల్లి సంజీవ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయ దేవాలయంలో..

వరంగల్ : కొత్తవాడలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప మహాపడి, దీపాలంకరణ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన 25వ మాలధారణ సందర్భంగా 25వ పడిపూజ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాముడి ఆశీస్సులు ఉండాలి

● ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



ఆత్మకూరు: ఎమ్మెల్యేకు అయోధ్య అక్షింతలు, కరపత్రం అందజేస్తున్న తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు

ఆత్మకూరు : ప్రజలందరికీ అయోధ్య శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయాన్ని సోమవారం ఎమ్మెల్యే సందర్శించారు. అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి పూర్ణకుంభంతో ఆయనను స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డికి అయోధ్య అక్షింతలను వితరణ చేశారు. ఈసందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం దేశప్రజలందరికి శుభసూచకమన్నారు.కార్యక్రమంలో తీర్థక్షేత్ర ట్రస్ట్ సంయోజక్ టింగిలికారి సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు ఉప్పునూతుల శంకర్‌జీ, కందకట్ల విజయ్, ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు బీరం సుధాకర్‌రెడ్డి, పరికిరాల వాసు, సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, డైరెక్టర్ జయపాల్‌రెడ్డి, రవి, సందీప్, అయోధ్య, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో దుస్తుల పంపిణీ..

మండలకేంద్రంలోని చర్చిలో రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ పెరుమాండ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిర అంక్షితల వితరణ

పరకాల : శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిర అంక్షితల వితరణను సోమవారం పరకాల పట్టణంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభించారు. బొడ్రాయి వద్ద పూజలు చేసిన అనంతరం హిందువులంతా ర్యాలీగా వెళ్లి రామ మందిర అంక్షితల వితరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



పరకాల: అయోధ్య రామ మందిర అంక్షితలకు పూజ చేస్తున్న భక్తులు

అమరవీరుల జిల్లాగా ప్రకటించాలి

● ముగ్గులతో ప్రభుత్వానికి విన్నవం

పరకాల : పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని వ్యాపారస్తుల పిలుపు మేరకు స్థానికులు వాడవాడలో ప్రతి ఇంటి ఎదుట కొత్త సంవత్సరం వేళ పరకాల అమరధామం ముగ్గు వేశారు. పోరాటాల చరిత్ర కలిగిన పరకాల జిల్లాగా ఏర్పాటు కాకపోవడంతో వ్యాపారాలు పూర్తిగా నష్టపోయి.. అభివృద్ధిలో తీరని అన్యాయం జరుగుతుందని ముగ్గులు వేసిన వ్యాపారస్తుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వానికి తమ విన్నపాన్ని తెలిపేందుకు కొత్త సంవత్సరం వేళ ముగ్గును అమరధామంగా వేసినట్లు తెలిపారు.



దుకాణాల ఎదుట వేసిన అమరధామం ముగ్గు

దుప్పట్ల పంపిణీ

రామన్నపేట: వరంగల్ ఆటోనగర్‌లోని లూయిస్ అంధుల పాఠశాల విద్యార్థులకు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులు, వృద్ధులకు అత్యవసర పరిస్థితుల్లో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీరన్న, మదన్‌మోహన్, కృష్ణమోహన్, త్రిపురాది సదాశివుడు పాల్గొన్నారు.

అయ్యప్ప పంచలోహ విగ్రహం బహూకరణ

● విగ్రహంతో నగర సంకీర్తన

శాయంపేట : మండల కేంద్రంలోని పురాతన మత్స్యగిరి స్వామి దేవాలయానికి జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి కూతురు మాజీ ఎంపీపీ చింతల శ్వేత శ్రీనివాస్ రెడ్డి దంపతులు అయ్యప్ప పంచలోహ విగ్రహాన్ని బహూకరించారు. ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు అయ్యప్ప విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం అయ్యప్ప విగ్రహాన్ని ఆదివారం రాత్రి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై పూలతో అలంకరించి గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ నగర సంకీర్తన చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి ఇంట్లో అయ్యప్ప మాలధారణ స్వాములకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, అయ్యప్ప స్వాములు పసునూటి భిక్షపతి, వలుపదాసు చంద్రమౌళి, సామల రవీందర్, దిడ్డి రమేష్, ఉప్పునూతల ప్రసాద్, బాసాని మల్లికార్జున్, నామని శివశంకర్, గట్టు కిషన్, మార్త సుమన్, గోరంటల ప్రశాంత్, కొప్పుల శ్రీధర్ రెడ్డి, బొల్లపెల్లి సదానందం, ప్రదీప్, ప్రవీణ్, విశాల్, బాలకృష్ణ, వంశీకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప నగరసంకీర్తన చేస్తున్న స్వాములు

నియామకం

పరకాల : పరకాలకు చెందిన తాళ్లపల్లి రాజును జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పూజారి సాంబయ్య తెలిపారు. నియామక పత్రాన్ని సోమవారం రాజుకు అందజేశారు. బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, సబ్సిడీ ఋణాలు, జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్స్ అమలు మొదలైన అంశాలపైనా బీసీలను చైతన్య పరిచే క్రమంలో వారి సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడుగా నియామకం చేసినట్లు సాంబయ్య తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవితో పాటు బొచ్చు భాస్కర్, బాలాజీ జయకృష్ణ, ముంజ విజేందర్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

రేషన్ డీలర్ల మండల కమిటీ ఎన్నిక



సదిరం పోశాలు, అధ్యక్షుడు



మంద రాజు, ప్రధాన కార్యదర్శి

దామెర : రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడిగా సదిరం పోశాలును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వాణి రామరాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మంద రాజేందర్, కోశాధికారిగా సుజాతచేరాలును ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్, గొల్లపల్లి చంద్రమౌళి, సంధ్యశ్రీనివాస్, సాంబరెడ్డి, శ్రీలత, మాదారపు భరత్, భాస్కర్, గౌస్‌పాషా, రాజు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

పరకాల : పద్మశాలి పరకాల సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. పద్మశాలి భవన ప్రాంగణంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భక్త మార్కండేయ సేవా సొసైటీ, పోపా అధ్యక్షుడు డాక్టర్ పి.రాజేశ్వరప్రసాద్ హాజరయ్యారు. కుల అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సేవా, సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పరకాల అధ్యక్షుడు బాసాని దయాకర్, సంఘం నాయకులు దుంపేటి నాగరాజు, రాచర్ల వెంకటేశ్వర్లు, రాచర్ల అశోక్, శ్రీనివాస్, క్యాతం సమ్మయ్య, దార్న కుమారస్వామి, సాయి బ్రదర్స్, రమేశ్, రఘు, రాజు, లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

ఖిలా వరంగల్ : స్పెషల్ పోలీసులు అంకితభావంతో పనిచేయాలని కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ ప్రాంగణంలో ఏసీ వేణుగోపాల్‌రెడ్డి, జయరాం ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్‌చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ పనితీరును మెరుగుపర్చుకోవాలని సిబ్బందికి సూచించారు. క్రమశిక్షణతో పనిచేస్తే శాఖాపరమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శోభన్, పురుషోత్తంరెడ్డి, దయాశీల, రాజ్‌కుమార్, అశోక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



స్వీట్లు పంపిణీ చేస్తున్న కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి

అందని ద్రాక్షగా ఆధార్ నమోదు కేంద్రం



ప్రారంభంకాని ఆధార్ నమోదు కేంద్రం

నడికూడ : నేడు ప్రతి పథకానికి ఆధార్ కార్డే ఆధారమైంది.. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందాలన్నా.. అత్యవసర పత్రాలు జారీ చేయాలన్నా.. ఆధార్ కార్డు వెంట జతచేయాల్సిందే.. అయితే నూతనంగా నడికూడ మండలాన్ని ఏర్పాటు చేసిన కూడా స్థానిక మండల వాసులకు ఆధార్ అవస్థలు తప్పడంలేదు. అయినా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు.. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా ఓ గదిలో రెండేళ్ల క్రితం శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాట్లు చేశారు. కానీ ఇప్పటి వరకు అది ప్రారంభానికి నోచుకోలేదు. మండలంలోని 14 గ్రామాల్లోని ప్రజలు శాశ్వత ఆధార్ నమోదు కోసం నిత్యం పరకాలకు లేదా జిల్లా కేంద్రానికి పరుగులు పెడుతున్నారు. కాగా ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని ఓ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌కు కేటాయించినట్లు కనబడుతుంది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం చేపట్టిన దరఖాస్తుతో పాటు, రేషన్ కార్డ్ దరఖాస్తులకు ఆధార్ కార్డ్ ముఖ్యమైంది. దీంతో మండల వాసులు నానాఅవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

ఐలోనిలో 'కడియం' ప్రత్యేక మొక్కులు

ఐనవోలు : ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కడియం శ్రీహరి సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయంలో సతీమణితో కలిసి మొక్కులు చెల్లించారు. ఆలయానికి కడియం దంపతులు రాగా ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు, స్వామి వారి శేషవస్త్రాలు అందజేశారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, పీఏసీఎస్ జఫర్‌ఘడ్ చైర్మన్ కరుణాకర్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఉప సర్పంచ్ అడ్డగూడి సతీష్, ఎంపీటీసీ కడుదూరి రాజు, సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, ముఖ్య నాయకులు మునిగాల సంపత్‌కుమార్, ఆడెపు దయాకర్, పల్లకొండ సురేష్, బుర్ర రాజశేఖర్, పెండ్లి తిరుపతి, విజయభాస్కర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జునస్వామిని దర్శించుకుంటున్న కడియం శ్రీహరి దంపతులు

నూతన సంవత్సర వేడుకలు



పరకాల: క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి



పరకాల: కుంకుమేశ్వరస్వామి ఆలయం వద్ద బారులుదీరిన భక్తులు

● ప్రతీ ఇంటి ఎదుట ముగ్గులు
● ఆలయాల్లో బారులుదీరిన భక్తులు

పరకాల : ఆంగ్ల సంవత్సరం(న్యూ ఇయర్) వేడుకలను పరకాల పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ..2024 సంవత్సరానికి స్వాగతం చెబుతూ ఆదివారం అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి బాణసంచా కాల్చారు. అదే విధంగా తెల్లవారుజాము నుంచే ప్రతి ఇంటి ఎదుట రంగు రంగుల ముగ్గులు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొత్త సంవత్సరం పూజల కోసం పరకాల పట్టణంలోని శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయం వద్ద వేలాది మంది భక్తులు బారులుదీరారు.

న్యూ ఇయర్ వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి

కొత్త సంవత్సరంలో ప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, సీఎస్ఐ కాలనీలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఎంపీపీ స్వర్ణలత, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు ఎం.డీ అలీ, చంద్రమౌళి, మాల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే యువకులు, చిన్నారులు, మహిళలు, యువతులు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు, యువతులు తమ ఇళ్ల ఎదుట అందమైన రంగవల్లులు అలంకరించి నూతన సంవత్సరంలో తమ జీవితాలు కలకాలం కళకళలాడాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ ఇన్‌స్పెక్టర్ బొలుమల్ల సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



పరకాల: ముగ్గు వేస్తున్న మహిళ

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి : ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల పరిధిలోని చిన్నా, పెద్ద తేడా లేకుండా కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యువత ఆదివారం రాత్రి నుంచే వేడుకలు ప్రారంభించగా పోలీసుల ఆంక్షలతో ప్రశాంత వాతావరణం మధ్య న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి. అర్ధరాత్రి 12గంటల అనంతరం 2023 సవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం చెబుతూ కేకులు కట్ చేశారు. అనంతరం బాణసంచాలు పేల్చి ఒకరికొకరు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సెల్‌ఫోన్లలో న్యూ ఇయర్ మెసేజ్‌లతో మార్మోగాయి. మహిళలు తమ ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రతీ ఒక్కరి జీవితాలు ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు.

నడికూడలో..

నడికూడ : మండలంలోని పలు గ్రామాల్లో స్థానికులు ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని సీఎస్ఐ ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.



శాయంపేట: కేక్ కట్ చేస్తున్న మహిళలు

శాయంపేటలో..

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. యువకులు మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. అర్ధరాత్రి 12గంటలకు బాణసంచా కాల్చుతూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాయంపేట సర్కిల్ సీఐ మల్లేష్ ఎస్సై దేవేందర్, సిబ్బంది భద్రత చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం మహిళలు తమ ఇళ్ల ఎదుట రంగురంగులతో ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి

దామెర : ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఎస్సై అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని పేర్కొన్నారు. వేడుకల్లో పాస్టర్ కిషోర్ పాల్, స్టాండింగ్ కమిటీ పెద్దలు సదానందం, వేల్పుల ప్రసాద్, రవీదంర్, స్వామి, బాబు, శంకర్ పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



పరకాల: ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న మహిళ



నడికూడ: సీఎస్ఐ ప్రార్థన మందిరంలో..



దామెర: కేక్ కట్ చేస్తున్న ఎస్సై అశోక్

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

గీసుకొండ: మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన మొగసాని రమేష్, మరియపురంలో బిట్ల స్వర్ణ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాలకు మనుగొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి పంపించిన రూ.5 వేల చొప్పున సాయాన్ని మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ సోమవారం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. పేద, బాధిత కుటుంబాలకు బాలకిశోర్‌రెడ్డి అండగా నిలుస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు కూసం రమేష్, కక్కెర్ల సుభాష్, మర్రెడ్డి, మాదాసి రాంబాబు, కమలాకర్, అశోక్, జోజిరెడ్డి, కొత్తగట్టు చింటు, నరేశ్, చిన్నపురెడ్డి పాల్గొన్నారు.

కాజీపేట : కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో సీనియర్ నాయకుడు కోల జనార్దన్ పటేల్ మృతిచెందారు. ఈమేరకు మృతుడి చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.